మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం వినండి. You know rules better than రూల్ 64 క్రింద అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని చూస్తున్నాము. దానిని ఎందుకు చెయ్యాలి, ఎందుకు ఎలవ్ చెయ్యాలి, రూల్ 66 క్రింది ఇది అవసరమా క్రింద తీసుకుంటే, ఎలవ్ చేశాను, చెయ్యను అనేది ఇంకా చెప్పలేదు. రూల్ దానికి కాదు. రూల్స్ ప్రకారం నేను యాక్ట్ చెయ్యాలి. ఇది ఆల్‌రెడీ డిస్ అయింది. ఏ. ఫార్మ్‌లో వచ్చారని కాదు. రెసిడ్యువరీ పవర్స్, దాని మీద వ

ాల్ సస్పెండ్ చేసే అధికారం అసెంబ్లీకి ఉంటుంది. కొన్ని రూల్స్ అటువంటివి న్నాయి. అడ్జర్న్‌మెంట్ మోషన్ రీకన్సిడర్ చేయమని అప్పీల్ చేయకుండా, ాల్ 304 ఉంది. అరగంట చర్చ ఉంది, గంట చర్చ ఉంది. సుయెమోటో న్సిడర్ చేయడం డిస్క్రిషన్. It is a discretion of mine. I can take it, but ot against the rules which have to be suspended by the assembly.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- నో, మా స్టాండ్ చాలా క్లియర్.

మిస్టర్ స్పీకర్:- ఒ.కె.

శ్రీ టి. సీతారాం: ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్‌స్పీకర్:- ఇస్తాను డిఫినిట్‌గా.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి: గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. తమరు ంత వరకూ చెప్పారు.You have invoked proviso to rule 67. They have iven notice under rule 67. You invoked proviso and heard them and made nnouncement disllowing it. Once you have disallowed it, Sir, then the question of operation of rules 317 and 319 will arise. They do not give unfettered powers to anybody.

శ్రీ కె. విద్యాధరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్... మంత్రిగారు మాట్లా డుతూ రూల్ 67 క్రింద డిస్‌ఎలవ్ చేసి అవకాశం ఇవ్వక పోతే రూల్ 317, 319 ఉన్నాయని అన్నారు.Rule 319 is pertaining to the residuary powers of the Speaker alone. Speaker has every right to suspend all Rules and take his own decision. We asked you about our adjournment motion. As per Rule 67 also, if objection to leave is granted, you can again consider.

Sri D.K. Samarasimha Reddy:- I will repeat it, Sir. Rules 319 and 317......

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- వారేం చెప్పినా, వేరేం చెప్పినా Whether I can suspend the Rule or not, it is left to me.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నేను చెప్పేది విని దాని మీద మాట్లాడమని అంటున్నాను. మీకు అప్పీల్ చేసేది, ఒకసారి స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చిన తరువాత 319, 317 ఆపరేషన్స్‌లో వచ్చే పరిస్థితులు it does not give any un-fetterred power to anyone tosay that you invoke this, you suspend it,

అనే అధికారం లేదు. అంటే విసే ఓపిక లేదు. రూల్ 319 చదువుతాను.

శ్రీ కె. విద్యాధర రావు:- అడిగే అవకాశం లేదంటారా?

మిస్టర్ స్పీకర్:- 317, 319 ఇన్‌వోక్ చేయమనే అధికారానికి చెప్పారు. మీకు

ఉందా లేదా అనే దానికి కాదు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- వారి రూల్‌లో ఉందేమో. వారి రేడియో‌ల వారి దేశంలో ఉంటాయేమో? ఏం చేస్తాం? రూల్ 319 క్రింద all matters n specifically provided for in these Rules and questions relating to the detaile working of these Rules shall be regulated in such a manner as the Speak may from time to time direct. In your own wisdom you have gone throug the Rules. You have invoked proviso to 67 and you have disallowed it. S if that is to be further continued, the Rules have to be suspended. Th Rule 317 arises. As per Rule 317, any Member may, with the consent the Speaker, move that any rule may be suspended in its application to particular motion before the House and if the motion is carried, the ru in question shall be suspended for the time being. Are they invoking the Rules? No. They do not invoke Rule 317 and they do not fall in line wi rule 67 whereas the Hon'ble Speaker has invoked his powers under t proviso to Rule 67 and heard them. There was absolutely no necessity hear, but it is well within your rights to invoke the proviso and hear the You have heard them, Sir.

Mr. Speaker:- Apart from knowing only, I have already said under R 67. The matter is over.

Sri. D.K. Samarasimha Reddy :- There ends the matter. Now if tl are really interested in the discussion on this we are prepared, we are running away from this place or anywhere. Similar situations arose bef this House.**

Mr. Speaker:- That does not go on record.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- ఆ రోజున అడ్జర్నమెంటు మోషన్ ము చేశాము.

(ఇంటరప్షన్స్)

కాని ఆరోజున కూడా ఎలవ్ చెయ్యలేదు. స్పీకర్‌గారి రూలింగ్‌ను మే ఛాలెంజ్ చెయ్యలేదు. We did not challenge the Speaker's ruling.

(Interuptions)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాలలో నిలబడి, బల్ల చరుస్తూ, అభ్యంతరం తెలుపసాగారు.)

Mr. Speaker:- I am expunging all this. Please take your seats.

** Expunged as ordered by the Chair.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- ఈ సభలో జరిగిన ఉదంతాలు తమరికి తెలుసు. తమరు కూడా సభ్యులుగా ఉన్నారు. ఆ ఉదంతాలు ఇక్కడ చెప్పడమే..... Is it wrong?

(Interruptions)

Mr. Speaker:- I have already expunged. Please take your seats.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- తాము ఎక్స్‌పంజ్ చేస్తే అభ్యంతరం చెప్పము. మనవి చేసే అర్హతనాకు ఉందా, లేదా? ఈ సభలో జరిగిన దానిని తమరి దృష్టికి, సభ్యుల దృష్టికి తేవడం, అన్‌పార్లమెంటరీనా? చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- అదే శాసనసభలో నేనూ ఉన్నాను. ఆ విషయాలు దృష్టిలో ఉంచుకునే చెప్పాను. ఇది ఎక్స్‌పంజ్ అయింది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- ఏది ఎక్స్‌పంజ్ చేశారు?

మిస్టర్ స్పీకర్:- నేను అప్పుడు ఉన్నాను. అప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వలేదనేది ఇప్పుడు అవసరం లేదు. అదే చెప్పాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- నన్ను కంప్లీట్ చెయ్యనివ్వండి. I did not make any remarks at all. I just recapitulated them the facts. I would like to make one thing clear to all the opposition leaders and all the Hon'ble Members. We are prepared for discussion. We are prepared to discuss it threadbare, but there are so many forums available under this Rule. There is half an hour discussion. there is 2 hours discussion, there is call attention, there is 304, let them come forward in all these things, we are prepared. Any time you fix up Sir, we are ready to face it.

శ్రీ ఎన్.టి. రామారావు:- వారు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఎలవ్ చెయ్యండి.

శ్రీ పి. కనకసుందర రావు:- అధ్యక్షా, . .

మిస్టర్ స్పీకర్:- మీ లీడర్‌కు ఇవ్వండి. కూర్చోండి మీరు. ఆ అలవాటే లేదు. నాకు చెప్పే అవసరం లేదు. నా ప్రకారం నేను చేస్తాను. రీకన్సిడర్ చేయవచ్చని కాని, అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ చేశారు కనుక మరొక ఫార్మ్‌లో వస్తే చేస్తాను అని కానీ నేను అనలేదు. మిమ్మల్ని మరొక ఫార్మ్‌లో రమ్మని అనలేదు. ఎందుకు తొందరపడతారు? మీరంతా అడ్వయిజర్స్ అయితే ఏం చెయ్యాలి?

శ్రీ పి. నాగేశ్వర రావు:- ఒక్క అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఇస్తాను కానీ ప్రొవోక్ చేసే అవకాశం ఇవ్వరాదు. ఎక్స్‌పంజ్ [illegible] ఇంకేమిటి? మీరు నాకు రూల్ చెప్పండి, అంతే. ప్రొవొకేషన్స్

లేకుండా చెప్పండి. ఆల్ రెడీ సమరసింహారెడ్డి గారు చెప్పారు. 67 రూల్ మీకుంది. దాని మీద చెబితే చెప్పండి. నేను రూల్ క్రిందరీకన్సిడర్ చెయ్యవచ్చో చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వర రావు:- రూల్స్, రెగ్యులేషన్స్ గాలికి వదిలేశారని, హైకోర్టు చెప్పింది. అటువంటి గవర్నమెంట్ రూల్స్ గురించి చెప్పడం ఏమిటి? మీకున్న రెసిడ్యువరీ పవర్ ద్వారా రీకన్సిడర్ చెయ్యాలని అడిగాము. అడ్జర్న్ మెంట్ మోషన్ మీద మాత్రమే డిస్కషన్ కావాలని మా కోరిక.

మిస్టర్ స్పీకర్:- యూ ఆర్ కరెక్ట్. దానికి ప్రొవొకేషన్ చెయ్యకండి.

భారీపరిశ్రమల శాఖమంత్రి (శ్రీ పి. రామచంద్రా రెడ్డి) :- అధ్యక్షా, మీరు రెండు వర్గాలు చెప్పేది విన్నారు. రెమిడీ మీకే వదిలేయబడింది. కరెక్ట్ ప్రొసీజర్ ఏమంటే అడ్జర్న్ మెంట్ మోషన్ ఒకసారి రిజెక్ట్-చేయబడిన తరువాత . . . . . . . . . when once adjournment motion is rejected, another form of notice must be given be anybody who is interested in it, as Law Minister has rightly mentioned, without any tangle. When Government is ready to hear and give reply there should not be . . . . . . . . . .

దయచేసి మీరు రెండు వర్గాలు చెప్పింది విన్నారు కనుక రూలింగ్ ఇవ్వండి. ఎబైడ్ చేస్తాము. చర్చ చేసి, సమయం వృధా చెయ్యవద్దని నా రిక్వెస్ట్.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. రూల్ పొజిషన్ చాలా క్లియర్‌గా వున్నది. తమరు అడ్జర్న్ మెంట్ మోషన్ రిజెక్ట్ చేసినప్పటికి తమరు అప్పుడప్పుడు మాకు చాలా సలహాలు ఇస్తున్నారు. వేరే ఫార్మ్‌లో వస్తే కన్సిడర్‌చేసే అభిప్రాయం తమరికి వున్నది. దీనిలో ప్రొవిజో 67 . . . . . . . . . . . . . .

మిస్టర్ స్పీకర్:- అండర్ రూల్ 64 . . . . . . . . . .

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- దీనిది ఒక ప్రొసీజర్ వున్నది. కస్టమ్స్ ట్రెడిషన్స్. పద్ధతి వున్నది. అడ్జర్న్ మెంట్ మోషన్‌ను రిజెక్ట్ చేశారు. ఇంకో రూపకంగా నోటీసు సరిపోతుంది గదా? పట్టుదల వుంటే తమరు నిర్ణయం చేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- సమరసింహారెడ్డి గారు న్యాయ శాఖా మాత్యులు చాలా విషయాలు చెప్పారు. ఇందులో Rule 67 (1) proviso "provided that the Speaker may, if necessary, hear the Member concerned before refusing his consent under Rule 63 or holding the motion as not being in order."

మిస్టర్ స్పీకర్:- అడ్జర్న్ మెంట్ మోషన్‌ను రిజెక్ట . . . . . . . . .

Sri Ch. Vidyasagara Rao:- Sir, please see proviso 3 "Provided further that where the Speaker has refused his consent under Rule 63 or is of

opinion that the motion proposed to be discussed is not in order he may, if he thinks it necessary, read the notice of motion and date the reasons for refusing consent or holding the motion as not being in order."

తమరు మాకు రిజెక్ట్ చేసి యివ్వలేదు. తమరు రీజన్స్ చదివి వినిపించలేదు.

మిష్టర్ స్పీకర్:- అవసరం లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అవసరం వున్నది. తమరు ఏమి రూలింగ్ ఇచ్చినా మేము కట్టుబడి వుంటాము కానీ మేము ఏమి జరిగింది చెబుతున్నాము. రిజెక్ట్ అనేది రాలేదు. తమరు రీజన్స్ కూడా మాకు వినిపించ లేదు. అని అంటున్నారు. సబ్జెక్ట్ మంచిదనే వేరే ఫారంలో తీసుకుందాం అనేది కానీ టెక్నికాలిటీస్‌లో-

It has been changed. We are under confusion. How to restore to that subject?

ఇవన్నీ కూడా జరిగినట్లు తమరు చేసినా మాకు ఆర్డర్ యివ్వలేదు. రీజన్ చెప్పలేదు కాబట్టి . . . . .

Mr. Speaker :- Not necessary . . . . . . . . . .

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:- కావలనా, వద్దా అని ఒక నిమిషం తమరు చెప్పమంటే మేము లేచి నిలబడతాము. మెజారిటీ వున్నది. - అధికార పక్షంలో కూడా మెజారిటీ సభ్యులు లేస్తారు. పాపం చెప్పడం లేదు. ఒక బ్రహ్మాండమైన మెజారిటీతో ఈ చర్చను మనం కొనసాగించే అవకాశం వున్నది. తమరు దీని మీద ఒక రూలింగ్ యివ్వండి.

Mr. Speaker:- I need not tell you.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:- తమరు ఏమీ అనకపోతే నేను ఒకటి మనవిచేస్తాను. నేను ఏదో కొంత చదువుకున్నాను కానీ ఈ ఇంగ్లీషు భాష, రూల్స్ ఇంగ్లీషులో వున్నాయి. సమరసింహారెడ్డి గారు బ్రహ్మాండంగా ఇంగ్లీషు చెబుతూ వుంటారు. తమరు కూడా బ్రహ్మాండంగా ఇంగ్లీషు చెబుతూ వుంటారు. కానీ ఈ జడ్జిమెంట్ తరువాత కన్‌ఫ్యూజన్ వున్నది. కావున నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే నేను భాషా ప్రావిణ్యుడిని కాదు. నేను కూడా ఎన్నో తప్పులు మాట్లాడి వుంటాను. ప్రమాదం కూడా వున్నది. ఈ పరిస్థితులు రాకుండా ఇక నుంచి మన రాష్ట్ర శాసన సభలో తెలుగు భాషను పరిరక్షించుకోడానికి. తెలుగు తేజాన్ని మనం మొత్తం భారతదేశానికి చెప్పకోడానికి తెలుగులో అందరు మాట్లాడాలని ఒక రూలింగ్ యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- అది చెప్పండి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్, అన్నిటికన్నా ముఖ్యంగా . . . . .

Mr. Speaker:- You should not provoke . . . . .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సభలో మంత్రులు మాట్లాడడం, మరల అపాలజీ చెప్పడం, మరల తమరు ఎక్స్‌పంజ్ చేయడం ఇది పరిపాటి అయిపోయింది. నేను దానికి విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. అన్నిటికంటే ముఖ్యంగా ఈ రోజు అతి ప్రాముఖ్యమైన విషయాన్ని మాట్లాడాలని అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను పెట్టుకున్నాము. ఈ రోజు వచ్చిన సమస్య మీద రాష్ట్ర ప్రజలు ఏమీ అనుకుంటున్నారో ఒకసారి వినండి. ఇంకా ఏమీ అనాలి, ఇంకా ఏమీ జరగాలి.

Mr. Speaker:- I am not going to that. I don't allow.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వినండి సర్. వినండి సర్.

Mr. Speaker:- It does not mean . . . . . . I don't allow. You are provoking again.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దయచేసి వినండి సర్. నేను ఇర్రెలెవెంట్ మాట్లాడలేదు. ఇంకా ఏమి అనాలి, ఇంకా ఏమి జరగాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నో, నో, ఎన్నో వ్రాస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- **

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు మద్దతుగా బల్లలు చరచసాగారు)

Mr. Speaker:- It will not go into the record. What is this? You must know rules.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

మిస్టర్ స్పీకర్:- నేను అలౌవ్ చేయను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- *** లేకుండా కంటిన్యూ కావాలని ఆలోచిస్తున్నారు. సర్ ఈ రోజు ఏ రూల్ అవసరం లేదు. నేను తమరిని కోరుతున్నాను తమరికి విస్తృత అధికారం వున్నది. తమరు ఆలోచించండి. తమరికి

** Expunged as ordered by the Chair.

సర్వాధికాలు వున్నాయి. దీని కంటే ముఖ్యమైన విషయం లేదు. ఈ అసెంబ్లీలో బిల్లులు పెట్టడానికి కానీ, బిజినెస్ నడపడానికి కానీ ప్రభూత్వానికి అర్హత లేదు.

మిష్టర్ స్పీకర్:- పదే, పదే చెబుతున్నారు. ఏమిటిది!

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రజలకు విశ్వాసం లేదు. శాసన సభ్యులకు విశ్వాసం. లేదు. కోర్టుకు విశ్వాసం లేదు. ఈ ప్రభుత్వం ఒక నిమిషం కూడా కంటిన్యూ కావడానికి వీలు లేదు. ముఖ్యమంత్రి రాజినామా చేయాలి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి అని అన సాగారు)

శ్రీ టి. సీతారాం (అముదాలవలస):- ***

మిష్టర్ స్పీకర్:- నో రిమార్క్స్. ఇంత లో లెవల్‌కు దిగజారినట్లు పత్రికలలో రానివ్వవద్దు. ఒకరికి, ఒకరు వ్రేలెత్తి చూపెంచుకుంటూ*** లేదనేది, ఏమిటిది? నేను ఏవ్వరికి అవకాశం యివ్వడం లేదు.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, నేను శాసన సభ్యుడిగా 15 సంవత్సరాల నుంచి వుంటున్నాను. నేను పెద్దగా చదువుకోలేదు, లీగాల్ ఎక్స్‌ఫర్ట్‌ను కానే కాదు. నేను ఇన్ని సంవత్సరాలలో ఏప్పుడు కూడా రూల్ బుక్‌ను రెఫర్ చేయలేదు. ఏ రకంగా చూడకుండానే ఈ రాష్ట్రంలో శాసన సభ్యుడిగా. ఈ సమాజంలో గుర్తింపబడిన వాడిగా వున్నానే తప్ప ఏ రూల్ బుక్ చూడలేదు. రూల్ బుక్ పూర్తిగా తెలియకుండానే శాసన సభ్యుడిగా మనగలుగుతున్నందుకు నాకు చాలా బాధగా వున్నది. ఈ మధ్యన శాసన సభలో వ్యక్తిగతంగా కానీ, ఆవేశ పూరితంగా కానీ మాట్లాడుకునే విషయాలు చూస్తే బాధ కలుగుతున్నది. గతంలో ఇన్ని సంవత్సరాల అనుభవం వున్నా, ఇంతకంటే ఉధృతంగా సభ జరిగినప్పటికి కూడా ఇలాంటి వాతావరణం లేదు. దీని విషయంలో రూల్ ప్రకారంగా ఇప్పటిదాకా నడుచుకున్నాం అనే విశ్వాసం నాకు లేదు. ఏ రూలు అక్కర లేదు. మీ యొక్క రూలింగ్‌ను శిరసావహించేటట్లుగా వుంటే బాగుంటుందే తప్ప అంతకంటే మరో రకంగా తమరికి సలహా ఇచ్చే దానికి నేను సరిపోను. నేను సామాన్య మనిషిగా, ఒక శాసన సభ్యుడిగా అందరితో సమానంగా బాధను పంచుకుని సభా ముఖంగా స్పీకర్‌గారి రూలింగ్‌ను శిరసావహిస్తాననే మాటగా విన్నవించుకుంటున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా,

మిష్టర్ స్పీకర్:- నేను ఎవ్వరికి ఛాన్స్ యివ్వడం లేదు. కూర్చోండి. నేను మీకు

*** Expunged as ordered by the Chair.

చెప్పాను డైరక్షన్సు వినను, మీ మాట వినను అని. నేను మీకు అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజక్టు చేసినట్లు, డిస్‌అలో చేసినట్లు చెప్పాను. నేను ఇప్పటికీ చెప్పతున్నాను ఇంకొక ఫామ్‌లో వస్తే, నేను *suo motu* గా అరగంట గాని, గంట గాని, నాలుగు గాని, నా డిస్‌క్రీషన్ ఉపయోగించి, డిస్‌కషన్‌కు అది రావాలా, వద్దా అన్నది నేను నిర్ణయం తీసుకోవాలి. వాళ్లు వద్దు అన్నా, మీరు కావాలన్నా (తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులనుద్దేశించి) నేను గంట గాని, రెండు గంటలు గాని ఎంత మ్యాగ్జిమమ్ పీరియడ్ ఇవ్వాలో ఇచ్చేందుకు నిర్ణయం తీసుకొంటాను. మీకు డిస్‌కషన్ అనే దాంట్లో అనుమానంగా ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలో చేశాక, రీ-కన్సిడర్ అనే క్వశ్చన్ తీసుకోవడం లేదు. రెగ్యులర్ బిజినెస్ మీద పోవాలనే నిర్ణయం కూడ ఇంకా తీసుకోలేదు. మిమ్మల్ని అడిగేది ఏమిటంటే, ఇంకొక ఫాంలో వచ్చినా, రాకున్నా, నా దగ్గర ఉన్న ఫారమ్‌ను డైవర్టు చేసుకొన్నా, గంటో, రెండు గంటలో, అరగంటో డిస్‌కషన్ ఇస్తే మీకు అభ్యంతరం ఏమి ఉన్నది అనే దాని మీద నేను అడుగుతున్నాను. అట్లా అడుగుతుంటే, అ పేపర్‌లో ఇలా ఉంది, ఈ పేపర్‌లో ఇలా ఉంది అని చెబితే ఎట్లా? నేను మిమ్మల్ని అడుగుతున్నాను, ఐ తింక్ యూ మస్ట్ అగ్రీ విత్ ఇట్.

శ్రీ కే. విద్యాధరరావు:- సార్, మిత్రులు విద్యాసాగర్‌రావు స్పష్టంగా చెప్పారు. రూల్ 67 క్రింద . . . . . . . . . . . . .

Mr. Speaker:- That is over.

శ్రీ కే. విద్యాధర రావు:- దయచేసి అంతరాయం లేకుండా నాకు రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి అధ్యక్షా. అబ్జెక్షన్ ఫర్ లీవింగ్ ఈజ్ టేకన్, దెన్ ఒన్ టెంత్ అన్నారు. అది కూడ మీరు తిరస్కరించినా, ఆ విధంగా రూల్స్ ఉన్నాయని చెప్పి న్యాయశాఖామాత్యులు మిగతావారందరూ అన్నారు. అధ్యక్షా, When there are no rules to regulate the business of the House Rule 319 is resorted to under the residuary powers. The Government is ready for discussion.

ఈవేళ బిజినెస్‌లో రిజెక్టు అయిన దానిని తిరిగి రీ-కన్సిడర్ చేయడానికి రూల్స్ లేవు కాబట్టి, 319 రూల్ క్రింద, రెసిడ్యుమరీ పవర్స్ క్రింద, రీ-కన్సిడర్ చేసి, అడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతించమని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎందుకంటే, గవర్నమెంట్ ఈజ్ రెడీ ఫర్ డిస్‌కషన్. అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద రూల్ 319 ఉపయోగించి, [illegible] చేసి, [illegible]డర్న్‌మెంట్ మోషన్‌ను అనుమతించమని విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి [illegible] చేయండి.

మిస్టర్ స్పీకర్:- మైప్ప్యూ ఈజ్ లీవింగ్ [illegible]సెడ్ . . నేను గంటో, రెండు గంటలో, అర గంటో డిస్‌కషన్ చేయడానికి [illegible] దానికి మీరు

ఎందుకు తయారు కావడం లేదు? దాని మీద చెప్పండి. లీవ్ అవుట్ ఆల్ రూల్స్ అసైడ్.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా దీని మీద డిస్కస్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం వారు అంటున్నారు. ప్రతిపక్షనాయకులు కూడ డిస్కషన్ కోరుతున్నారు. దయచేసి మీరు తప్పనిసరిగా డిస్కషన్‌కు అనుమతించండి. ఎప్పుడైతే ప్రభుత్వం డిస్కషన్ కావాలని ముందుకు వచ్చిందో, ప్రతిపక్షనాయకులు డిస్కషన్ కావాలని అంటున్నారో, అధ్యక్షా, మీకు ఉన్నటువంటి పవర్స్ ఉపయోగించి, ఈ సభ టైమ్ వృధా చేయకుండా, మీరు అడ్జర్నమెంట్ మోషన్ తీసుకొని వెంటనే డిస్కషన్ ప్రారంభింపచేయండి. వారూ తయారుగా ఉన్నారు, మేము తయారుగా ఉన్నాం.

మిస్టర్ స్పీకర్:- చెప్పిన దానినే మళ్లీ టైమ్ తీసుకొని ఎందుకు చెప్పుతున్నారు? నేను గంటో, రెండు గంటలో డిస్కషన్ పెడుతానంటే వద్దు అంటున్నారు. ఎందుకు వద్దు అంటున్నారో రీజన్ చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు:- ఐ యామ్ టెల్లింగ్ దీ రీజన్. అడ్జర్నమెంట్ మోషన్ అర్థం తమరికి తెలుసు అనుకొంటాను. . . . . . . . .

మిస్టర్ స్పీకర్:- నేను మీ ద్వారా ఇప్పుడే తెలుసు కొంటున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- మనం విజ్ఞతతో రూల్స్ చదువుతూ, వాటిని ఇంటర్‌ప్రిటేషన్ చేయడంలో మన తెలివితేటలు ఉపయోగించవద్దు. ప్రజలందరికీ తెలిసింది. మేము ముందు నుంచే చెబుతూనే ఉన్నాం. ఈ జి.వో. ను స్క్వాష్ చేయండి. మీరు ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టును సభ ముందు పెట్టండి అని. ఈవేళ హైకోర్టు తీర్పు వచ్చింది. అది ఎంతో ముఖ్యమైన విషయంగా మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దీనికి ప్రాధాన్యత ఇవ్వండి. మన గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు. మన బాధ్యత ఏమిటి, రాష్ట్రాన్ని పరిపాలించడానికి ప్రభుత్వానికి ఉన్న హక్కు ఏమిటి? దాని మీద ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. కాబట్టి, దీని విషయంలో డిస్కషన్ చేయడానికి గాను, మరి ఏ 304 కాని ఏ విధంగా కూడ చేయడానికి వీలు లేదు. దాని ప్రాముఖ్యత గురించి, దానికి ఉన్నటువంటి ప్రాబల్యాన్ని గురించి, అడ్జర్నమెంట్ మోషన్ మీదగానే దానిని డిస్కస్ చేయాలి. అప్పుడు గాని పూర్తి న్యాయం జరుగదని, దానికి సరైన అర్థం మనం కల్పించలేమని తమరికి మనవి చేస్తున్నాను. This is the most important thing. they have no business here.

Mr. Speaker:- My question is that adjournment motion means . . . . . .

(Interruption)

మీరు అడిగిన దానికి మీకు, సమాధానం అవసరం లేదు. దేశంలో ఎవరు చెప్పినా మీరు వినరా? మీ రామారావుగారు చెప్పినా కూర్చోరా? రామారావు గారు, మీరు అడ్జర్నమెంట్ మోషన్ మీద చేయాలంటే, మిగతా బిజినెస్ అడ్జర్న్ అవడానికి, మీరు అడ్జర్నమెంట్ మోషన్ అలా చేయమన్నారు. బేసిక్ పాయింట్ మీకు తెలుసు అన్నారు కాబట్టి చెబుతున్నాను. అడ్జర్నమెంట్ మోషన్ ఎలా చేయమంటే మిగతా బిజినెస్ సస్పెండ్ చేయమని కాదు. చేయాలన్నది మీ క్లెయిమ్.

శ్రీ ఎన్.టి. రామరావు:- మిగతా బిజినెస్ తరువాత తీసుకొందాము. ప్రాముఖ్యతనుబట్టి ముందు దీనిని డిస్కస్ చేయాలి.

Mr. Speaker:- That is your claim. He has a right to ask all these things. But adjournment motion does not mean that I should suspend the other business also.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- స్పీకర్ సార్. నేను ఇంతకుముందు ఇంగ్లీష్‌లో మాట్లాడవద్దు అన్న విషయంలో నేను అన్న మాట మీరు తప్పుగా భావించినట్లు నాకు అనిపిస్తున్నది.

మిస్టర్ స్పీకర్:- ఇట్ డజ్ నాట్ మేటర్. కమ్‌టు ది సబ్జెక్ట్.

Sri Ch. Vidyasagara Rao:- Sir, I want to go on record. ఇంగ్లీషు భాష గురించి మాట్లాడే విషయంలో నేను ఎవరిని వ్యక్తిగతంగా అనలేదు సార్. నేను కూడ ఇంగ్లీషులో పర్‌ఫెక్టు కాదు. నేను మాట్లాడే భాష సరైనదా, కాదా అనే అనుమానం నాకు కూడ వస్తున్నది. దాని వల్ల నేను చెప్పే సబ్జెక్టు దెబ్బతినే అవకాశం ఉంది. నేను ఎందుకు చెబుతున్నాను అంటే, మనం కిండర్‌గార్డన్, 5,6 తరగతుల విద్యార్థులను గ్యాలరీల్లోకి అనుమతిస్తున్నాం. మొన్న ఒక అమ్మాయి నాకు టెలిఫోన్ చేసి. "అంకుల్ మీరు ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు. నాకేమి అర్థం కాలేదు. అందులో చాల తప్పులున్నాయి" అని అంది. అందుకే నేను ఈ రోజు దాని గురించి సభ దృష్టికి తీసు కొనిరావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టుకు రండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- వస్తున్నాను అధ్యక్షా. రామారావు గారు చెప్పినట్టు ఈ విషయం చాల సీరియస్ సబ్జెక్టు. ఇక్కడ ఈ ప్రభుత్వం కొనసాగాలా, వద్దా అనే సమస్య ఉంది. రామారావు గారు చెప్పినట్లుగా మిగతా ప్రోసీడింగ్స్ అడ్జర్నమెంట్ మోషన్‌లో కూడ by suspending, by adjourning all [illegible] అని ఉంది. మీరే చెబుతున్నారు by suspending all the proceedings you are prepared to take the subject provided the notice is given in another form.

కాబట్టి నేను రామారావు గారికి మనవి చేసేదేమిటంటే ఇందులో చర్చ ప్రధానం.

సమయం వృధా కాకుండా చర్చించవలసిన అవసరం ఉంది. అడ్జర్న్మెంట్ మోషన్‌లో వచ్చినా, 304 మోషన్‌లో వచ్చినా, నోటీసులో వచ్చిన, ఏ రూపంలో వచ్చినా, చర్చయొక్క సాంద్రత తగ్గదు. ఈనాడు చర్చ చేస్తున్నారా, లేదా అనే విషయం ప్రజలందరికీ అవసరం. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా కన్విన్స్ అయి, హైకోర్టు జడ్జిమెంట్‌కు అనుగుణంగా స్పదించవలసిన అవసరం ఉంది కాబట్టి, అద్యక్షా I am giving notice.

Mr. Speaker:- I have not promised. I am asking ఏమి అవుతుంది దింట్లో ఇస్తే అని అడిగాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- సార్, మీరు ఏ మన్నారు? వేరే ఫాంలో ఇస్తే చర్చకు ఎలా చేస్తానన్నారు. కాబట్టి మీరు వెంటనే చర్చకు అనుమతించండి.

మిస్టర్ స్పీకర్:- నేను అన్నది "వేరే ఫాంలో అనుమతిస్తే మీ భావన ఎలా ఉంటుంది" అని అడిగాను.

Sri Ch. Vidyasagara Rao:- It amounts to that. Let us not bother about the technicalities whether it should be in the form of 304 or in the form of adjournment motion . . . . . . . .

శ్రీ ఎన్. టి. రామారావు:- అధ్యక్షా, సమస్యయొక్క ప్రాముఖ్యతను గుర్తిం
1.20 చాలి. గుర్తించాము. ఇక ఎడ్జర్న్మెంటు మోషను కింద తప్ప వేరే విధంగా డిస్కస్ చేయకూడదు.

Mr. Speaker:- It is disallowed. There is no reconsideration. It is disallowed.

Sri N.T. Rama Rao:- Adjournment motion was given to you because of the importance of the subject . . . . . . రాని ప్రాముఖ్యతను గురించీ ఆలోచించే మీకు యిచ్చాము. అంతే తప్ప యింకే విధంగానూ చర్చించడానికి రూల్సు ఒప్పుకోవు. మేము కూడా సిద్ధంగా లేము.

మిస్టర్ స్పీకర్:- రూల్సు ఒప్పుకుంటాయి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- ఇతరత్రా బిజినెస్ జరగడానికి వీలు లేదనీ, తక్షణమే యిదే బిజినెస్సు అనీ మేము యిచ్చాము. షార్టు నోటీసు అంటే రూల్సుకి విరుద్ధం, డేటుడే బిజినెస్ నడిచిన తర్వాత యిచ్చే పరిస్థితి. డేటుడే బిజినెస్ కంటే యిదే ముఖ్యమని మేము యిచ్చాము. కనుక మా అభిప్రాయం ఏమిటంటే దయచేసి రీ కన్సిడర్ చేయమని.

Mr. Speaker:- The question is - there is no reconsideration of the adjournment Motion.

Sri P. Nageswara Rao:- Whether it is half an hour or two hours ........

బిజినెస్ సస్పెండు చేసే రూలు ఏమీ లేదు. There are other business as per schedule . . . . . . . . అందుకని యిది సస్పెండు చేయడానికి రూలేమీ లేదు. only it can be suspended through adjournment motion, if it is allowed . . . . . . . . అందుకని మేము కోరిన విధంగానే డిస్కస్ చేయాలి సార్. There is no other provision Sir.......... మీ పవర్స్ని కాదనడం లేదు సార్. ఇతర బిజినెస్సు ఉంది. అందుకని ఈ అరగంట, రెండు గంటలూ అనేది ముందు రాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ రూల్సన్నీ సభలో ఉన్న సభ్యుల యొక్క హక్కులను కాపాడడానికి, హౌసునే సక్రమంగా నడిపించడానికి వున్నాయి. ఈ రూల్సులో స్పిరిట్ ఏదైతే ఉందో అది ముఖ్యం అధ్యక్షా. ఈ అడ్జర్న్‌మెంటు మోషను తమకు యిచ్చిన సభ్యులు ఎంతమంది దీని పక్షాన ఉన్నారు అనేది తమరు చూడాలి. దీనిని ఎందుకు అంగీకరించలేదో తెలియదు. మా హక్కులను కాపాడటం లేదేమోనని మా ఉద్దేశం. ఇప్పటికైనా మీరు ఈ సభలో ఎంతమంది ఈ అడ్జర్న్‌మెంటు మోషనుకు అనుకూలంగా వున్నారు అనేది తెలుసుకుంటే తప్పు లేదు కాబట్టి మీరు టెక్నికాలిటీస్‌లోకి పోకుండా. . . . . .

మిస్టర్ స్పీకర్:- ఆ మేటర్ అయిపోయింది. ఈ సబ్జెక్టుమీద చెప్పండి. నేను రూల్సు వయొలేట్ చేయను కనుకనే ఎడ్జర్నుమెంటు మోషను ఒప్పుకోలేదు.

శ్రీ పి. నాగేశ్వర రావు:- మీరు మళ్లీ రీ కన్సిడర్ చేసి ఎంతమంది దీనికి అనుకూలంగా వున్నారో తెలుసుకోండి. మా కోరికను ఆలోచించండి. మాకు న్యాయం చేయండి.

మిస్టర్ స్పీకర్:- న్యాయం చేయడానికే డిస్కషన్‌కి అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:- పువ్వాడ నాగేశ్వర రావు గారు ధర్మసందేహం లేవనెత్తారు. బిజినెస్సు సస్పెండు చేయడానికి ఏ రూలూ లేదన్నారు. మేము బిజినెస్సుని సస్పెండు చేయమని చెప్పడం లేదు. ఈ నోటీసును 304 క్రింద కన్‌వర్టు చేస్తారా అని. చేసి డిస్కషన్‌కి పెట్టండి.

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب تحریک التواء کے تعلق سے میں پہلے بھی کہا ہوں میری آپ سے درخواست ہے کہ آپ تحریک التواء کو نامنظور کیا ہے۔ تحریک التواء کیلئے اپوزیشن پارٹیں آپ سے اپیل کر رہے ہیں کہ اس کو دوبارہ غور کریں۔ دوسری بات یہ ہے کہ جو اہمیت اس وقت ہے ہائی کورٹ کے فیصلہ کے تعلق سے ریاستی حکومت پر جو ریمارکس پاس کئے ہیں گورنمنٹ چلا سکتی ہے یا نہیں چلا سکتی ہے۔ اس پر بحث کرنے کی اجازت ہونا چاہئیے۔ ہم آپ سے اپیل کرتے ہیں کہ آپ اپنے اختیارات کو استعمال کرتے ہوئے سارے بزنس کو ملتوی کر دیں اور تحریک التواء پر بحث کرنے کیلئے اجازت دیں۔

Sri D.K. Samarasimha Reddy:- We are ready for the discussion ........ Then we will go into the business.

Mr. Speaker:- He is also a leader of the Opposition. ........ I should not pass such remarks. You make me to pass all.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, సామాన్య పరిస్థితులలో జరిగే చర్చ కాదిది. ఇర్రికవరబుల్ ట్రెండ్స్ ఉన్న పరిస్థితి యిది. యిప్పుడీ ప్రభుత్వం దిగిపోవాలి అని మేము కోరుతుంటే మేము దిగేది లేదు అని వారంటున్నారు. మధ్యన రాజీ లేదు. ఏం నిర్ణయం చేస్తారో మీరే చేయండి. మీరే నిర్ణయం చేయాలి.

మిస్టర్ స్పీకర్:- డిస్అలవ్ చేసినా మళ్లీ దానినే అలవ్ చేయాలంటే ఎలా?

Sri Ch. Vidyasagar Rao:- to-day morning we resumed the House at 8.30 a.m., after 8.30 a.m., factually it seemed you have syspended the proceedings. . . . టెక్నికల్‌గా మీరు చెప్పలేదని గానీ, మీరు వెంటనే చర్చ ప్రారంభించమనండి We will discuss the same Subject . . . . we will start discussion . . . . డిస్కషన్‌కి ఏమి అభ్యంతరం సార్? మీరు కూడ ఒప్పుకున్నారు. . . . . let us start discussion . . . . . . . you have agreed. . . . . . . . . రెండు గంటలు కాకపోతే సాయంత్రం అవుతుంది. మీరు డిస్కషన్, అంటే అయిపోతుంది సార్.

Mr. Speaker:- When the house is in order only, I can do something . . . .

శ్రీ పి. నాగేశ్వర రావు:- మిత్రులు విద్యాసాగర రావు గారన్నారు purpose serve అయిందని. The purpose of the motion was very clear . . . . . there is no other provision . . . . . . . . . ఇది సస్పెండు చేసి వేరేది డిస్కస్ చేయడానికి ప్రొవిజన్ ఏదీ లేదని మా ఫ్రెండు చెప్పినప్పటికీ అడ్జర్నమెంటు మోషను ద్వారానే డిస్కషన్ చేయాలని మా అభిప్రాయం సార్. దీనిద్వారానే యిది డిస్కస్ చేయాలి. మేము దానికి కట్టుబడి వున్నాము. ఎడ్జర్నమెంట్ మోషన్ మీద చర్చ జరగాలి.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ ఒప్పుకున్నా కూడా మధ్యలో నేను డిసెలా చేస్తానని చెప్పాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:- మీరు డిసెలా చేసినా, మేము దానిమీద పట్టుపట్టాము. You allow the adjournment motion.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- టు అవర్స్ డిస్కషన్‌కు నోటీసు యిచ్చాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మేము క్లియర్‌గా చెప్పాము సార్. ***

Mr. speaker:- No. I am not going to hear. It is not going on record. I am not allowing you.

శ్రీ పి. నాగేశ్వర రావు:- అధ్యక్షా, మేము ఎడ్జర్నమెంట్ మోషన్‌కు

యిచ్చాము. మీరు రీకన్సిడర్ చేయాలి. ఎడ్జర్నమెంట్ మోషన్‌కు ఎలా చేయాలి. మంత్రి అంటున్నారు మేము సిద్ధంగా ఉన్నామని. ఎడ్జర్నమెంట్ మోషన్ గురించి మంత్రులకు ధైర్యం ఉంటే సిద్ధం కండి చర్చిద్దాము. మేము వేరేదానికి ఒప్పుకోవడంలేదు.

Mr. Speaker:- I allow only two-hour discussion on the notice given by Vidyasagar Rao. That is all.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- ఎడ్జర్నమెంట్ మోషన్ కావాలి సార్.

Mr. Speaker:- The House is adjourned to meet on Monday, the 21st September at 8.30 A.M.

(The House then adjourned at 11.35 A.M. to meet again at 8.30 A.M. on Monday, the 21st September, 1992)

అనుబంధము

191–

7195- సర్వశ్రీ పి. శంకరరావు, టి. పురుషోత్తమ రావు, సి. నర్సిరెడ్డి, నాగిరెడ్డి:- కార్మిక, ఉపాధికల్పన గృహనిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) ప్రస్తుతం రాష్ట్రంలో కాంట్రాక్టు కూలీలకు చెల్లిస్తున్న వేతనాల రేట్లు ఏమిటి?

(బి) రాష్ట్రంలోని వివిధ పరిశ్రమలలో గత రెండేళ్లుగా ఎంతమంది కాంట్రాక్టు కూలీలను రెగ్యులరు పరివారలుగా చేసుకున్నారు?

(సి) కాంగ్రాక్టు కూలీ విధానాన్ని ఎప్పటికి రద్దుపరచాలని ప్రభుత్వం యోచిస్తున్నది?

(ఎ) 1948, కనీస వేతనాల చట్టం క్రింద కనీస వేతనాలను నిర్ణయించినట్టి అనుసూచిత ఉద్యోగాలలో నియమించబడిన కాంట్రాక్టు కూలీలకు ఆయా వేతనాలు వర్తిస్తాయి. సదరు చట్టం క్రింద కాంట్రాక్టు కూలీలకు వర్తించదగు కనీస వేతనాల రేట్లు ఏవీ లేనపుడు హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ లేబర్ కమీషనరు ఎప్పటికప్పుడు కాంట్రాక్టు కూలీలకు కనీస వేతనాలను నిర్ణయిస్తారు. ప్రస్తుతం వేతనాల రేట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| | |
|---|---|
| నైపుణ్యంలేనివారు . . . . . . . . . . | రోజుకు రూ. 30/- లు. |
| పాక్షిక నైపుణ్యం గలవారు . . . . . . . . | రోజుకు రూ. 40/- లు. |
| నైపుణ్యం గలవారు . . . . . . . . . . | రోజుకు రూ.50/- లు. |

(బి) కాంట్రాక్టు పనివారలను రెగ్యులరు పనివారలుగా విలీను చేసుకునే విషయంలో సాధారణంగా యాజమాన్యాలు, యూనియన్లు ఒప్పందాలు కుదర్చుకుంటాయి.

(సి) ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్టు కూలీల సలహా మండలిని ఏర్పాటు చేసింది. ఏదైనా సంస్థలో ప్రాసెస్, ఆపరేషన్ లేదా ఇతర పనులకోసం కాంట్రాక్టు కూలీల నియామకాన్ని ప్రభుత్వం, కాంట్రాక్టు కూలీల సలహా మండలితో సంప్రదించి, గెజిటులో ప్రకటన జారీచేయడం ద్వారా నిషేధిస్తుంది. కాంట్రాక్టు కూలీ విధానాన్ని సంపూర్తిగా రద్దుచేయడానికి ప్రభుత్వం ఎటువంటి ఖచ్చితమైన తేదీని నిర్ణయించలేదు.

192–

7315- సర్వశ్రీ టి. పురుషోత్తమ రావు, సిహెచ్. విద్యాసాగర రావు, పి. శంకర రావు, జి. నాగిరెడ్డి:- మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ఈ సంవత్సరం వర్షాలు సక్రమంగా లేకపోవటం వలన హైదరబాదు నగరానికి త్రాగునీటిని సరఫరాచేసే ప్రధాన వనరులైన రిజర్వాయరు నీటిమట్టాలు వేగంగా తగిపోతున్న విషయం నిజమేనా?

(బి) అయితే, ఈ పరిస్థితిని అధిగమించటానికి హైదరాబాదు మెట్రోవాటర్ వర్క్స్ చేపట్టదలచిన ఆగంతుక ప్రణాళిక ఏమిటి?

(సి) బొంబాయి నగరంలో చేసిన మాదిరిగా సదరు ప్రణాళికలో భాగంగా నీటి ఎద్దడికి గురికాగల ప్రాంతాల నుండి ప్రజలను ఖాళీ చేయిస్తారా?

(ఎ, బి) సింగూరు, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలో నిల్వవున్న మొత్తం నీరు గత సంవత్సరం ఇదే సమయంలో నిల్వవున్న నీటి కంటే ఎక్కువగానే వుంది. అయితే, గత సంవత్సరం ఇదే సమయంలో ఉస్మాన్‌సాగర్‌లోని నిల్వవున్న నీటిలో 40.3 శాతం, హిమయత్‌సాగర్‌లో నిల్వవున్న నీటిలో 67 శాతం నీరు ఇప్పుడు లభ్యంగా వుంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలోకి అదనంగా ప్రవాహాలు రానట్లయితే, ఈ రెండు రిజర్వాయర్ల నుండి నీటిని సరఫరా చేసే ప్రాంతాలకు నీరు కొద్దిగా తగ్గవచ్చు. అయినప్పటికీ, సాధ్యమైనంతమేరకు మంజీర వ్యవస్థ నుండి నీటి సరఫరాలను అధికం చేయటానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 1992, సెప్టెంబరు చివరినాటికి అదనపు ప్రవాహాలు రాగలవని ఆశిస్తున్నాము. అయినా, పరిస్థితిని నిరంతరంగా సమీక్షించడం జరుగుతున్నది. అవసరమైన క్రమబద్ధీకరణ చర్యలను 1992, అక్టోబరు 1వ తేదీ తర్వాత చేపట్టడం జరుగుతుంది.

(సి) లేదండీ.

193–

1697-(జి)- సర్వశ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, కె. శివ ప్రసాదరావు, పి. ఇంద్రా రెడ్డి, జి. నాగి రెడ్డి, డి. శివరామరాజు, సి.హెచ్. రామచంద్ర రావు:- భారీ పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రవాస భారతీయుల పెట్టుబడి సంస్థను (ఎన్ రిచ్) ఏర్పాటు చేసిన మాట నిజమేనా?

(బి) సదరు సంస్థ ఉద్దేశాలు ఏమిటి?

(సి) ఇప్పటివరకు సదరు సంస్థ సహాయంతో ఎన్ని పరిశ్రమలను ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆర్థిక సహాయం చేసింది?

(డి) సదరు సంస్థ సహాయంతో ఏర్పాటుచేస్తున్న పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వజూపుతున్న ఆర్థిక సహాయం పరిమాణమెంత?

(ఎ) అవునండీ.

(బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రవాస భారతీయుల పెట్టుబడి సంస్థ లిమిటెడు ముఖ్య ఉద్దేశ్యాలు ఏవంటే:-

i పారిశ్రామిక, పారిశ్రామికేతర ప్రాజెక్టుల కొరకు రాష్ట్రానికి ప్రవాస భారతీయుల నుండి పెట్టుబడులను సమీకరించడం;

ii ప్రవాస భారతీయులకు వారి ప్రాజెక్టులను అమలు పరచడంలో మౌలిక సదుపాయాలను, ఎస్కార్ట్ సర్వీసులను కల్పించడం ద్వారా సహాయాన్ని సమకూర్చడం.

iii నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల రాష్ట్రానికి చెందిన వ్యక్తుల కోసం విదేశాలలో ఉద్యోగాలు సంపాదించడం:

(సి,డి) ఈ సంస్థ సహాయంతో ఇప్పటి వరకు 75 ప్రవాస భారతీయుల ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థ సహాయంతో ఏర్పాటుచేస్తున్న పరిశ్రమలకు రాష్ట్రప్రభుత్వం నేరుగా ఆర్థిక సహాయం అందచేయదు.

194–

7393- శ్రీ మహ్మద్ అలీషబ్బీర్:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ఆంధ్రప్రదేశ్‌లో వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించడా[illegible] గ్రాంటును ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?

(బి) అయితే, ఆ గ్రాంట్లు ఎప్పుడు విడుదల చేస్తారు?

వివరణ నిమిత్తంకోరిన అంశం: రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టుతీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్నమెంటు మోషన్ అనుమతికొరకు అభ్యర్థన.

(ఎ,బి) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

195–

6623-(జడ్)- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి, టి. రాజేశ్వర రావు, సిహెచ్. విద్యాసాగర రావు, వి. జయపాల్:- మునిసిపలు పరిపాలనాశాఖా మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా!

(ఎ) హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్, మురుగుపారుదల మండలి మేనేజింగు డైరెక్టరు టెండర్లు పిలవకుండా 25 లక్షల రూపాయల విలువగల రెండు మురుగుకాల్వలు శుభ్రపరచే యంత్రాలను కొనుగోలు చేసిన విషయం నిజమేనా?

(బి) మేనేజింగు డైరెక్టరు బంజారా హిల్సులోని తన ప్లాటుకు డ్రైనేజి లైను వేసుకోనటానికి ప్రభుత్వ నిధులను_దుర్వినియోగం చేసిన విషయం కూడా నిజమేనా?

(సి) ప్రపంచ బ్యాంకు పనులను ఎక్కువ మొత్తం కోట్‌చేసిన టెండర్లకు ఇచ్చిన విషయం నిజమేనా?

సమాధానం

(ఎ) సీనియరు అధికార్ల సంఘం నివేదిక ఆధారంగా కొత్త ఢిల్లీలోని మెసర్స ఎయిర్‌టెక్ ఇండియా లిమిటెడు నుండి 1991, జూలైలో రెండు మురుగుకాల్వ లను శుభ్రపరచే యంత్రాలను హైదరాబాదు మెట్రో నీటి సరఫరా, మురుగుపారుదల మండలి కొనుగోలు చేసింది. సీనియరు అధికార్ల సంఘం యంత్రాల వివరాలను గురించి, వాటి పని సామర్థ్యాన్ని గురించి పరిశీలన జరిపిన తరువాత ఈ యంత్రాల కొనుగోలుకు సిఫారసు చేసింది.

1991, ఆగష్టు నెలలో జరిగిన ప్రతిష్టాత్మక ప్రిఒలంపిక్ ఫుట్‌బాల్ టోర్న మెంటు సందర్భంగా రోడ్లను పరిశుభ్రంగాను, అందంను వుంచేందుకు వీలుగా మురుగు కాల్వలకు, పొంగిపొర్లుతున్న మాన్‌హోల్స్‌కు మరమ్మత్తులు చేయటానికి స్వల్పవ్యవధి మాత్రమే వున్నందున, కొటేషనుపై ఈ ఎయిర్ టెక్ మురుగు కాల్వలు శుభ్రపరచే యంత్రాలను కొనుగోలు చేయడం జరిగింది.

ఎయిర్ టెక్ మురుగు కాల్వలు శుభ్రపరచే యంత్రం అసలు ఖరీదు 1986 నుండి 1991 వరకు రూ. 10.20 లక్షల వద్ద నిలకడగా వుంది. ఫరం కొటేషన్ల ఆధారంగా అదే ధరకు క్రింది సంస్థలు ఈ యంత్రాన్ని కొనుగోలు చేశాయి.

1. కొత్త ఢిల్లీ మునిసిపలు కమిటీ - 1986, మార్చిలో.
2. థానే మునిసిపలు కార్పొరేషను - 1986, నవంబరులో.
3. ఘజియాబాద్ డెవలప్‌మెంటు అధారటి - 1986, అక్టోబరులో.
4. హైదరబాదు మునిసిపలు కార్పొరేషను - 1988, ఫిబ్రవరిలో.
5. హైదరాబాదు మెట్రో నీటి సరఫరా,
   మురుగుపారుదల మండలి, హైదరాబాదు - 1991. జూలైలో

1991, జూలైలో ఈ రెండు యంత్రాలను కొనుగోలు చేస్తూ తీసుకున్న చర్యలు మండలికి చెందిన టెండరు కమిటీ ధ్రువపరిచింది.

(బి) కాదండీ.

(సి) హైదరాబాదు మెట్రోపాలిటన్ నీటి సరఫరా. మురుగుపారుదల మండలికి చెందిన ప్రపంచబ్యాంకు ప్రాజక్టు పనులను ప్రపంచబ్యాంకు విధానాలను అనుసరించి ఇవ్వడం జరిగింది.

196—

5670-సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు, డి. శివరామ రాజు, టి. పెంచలయ్య:- మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) హైదరాబాదు మహా నగర నీటి సరఫరా, మురుగు పారుదల బోర్డు ఏయిర్-టెక్ ద్వారా మురుగు పారుదల కాలువలను శుభ్రపరిచేందుకు ఒక యంత్రాన్ని ప్రవేశ పెట్టిందా? ఈ విధానం ఎంతో విజయవంతం అయిన మాట కూడా వాస్తవమేనా?

(బి) ఇతర పట్టణ ప్రాంతాలకు కూడా ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్తరింపజుస్తుందా?

(సి) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

సమాధానం

(ఎ) అవునండీ. హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల బోర్డు 1991, జూలై మాసంలో " ఏయిర్-టెక్" అనే రెండు మురుగు కాల్వలను శుభ్రపరిచే యంత్రాలను కొనుగోలు చేసింది. డ్రైనేజీలలో మురుగు అడ్డుకొన్నప్పుడు ఈ యంత్రాలు వాటిని శుభ్రపరిచే పనిని పట్టిష్టవంతంగా నిర్వహిస్తున్నాయి.

(బి) ఏయిర్-టెక్ యంత్రాలను కొనుగోలు చేసే ప్రతిపాదనలు మునిసిపాలిటీల

నుంచి అందలేదు. ప్రతిపాదనలు అందినట్లయితే, వాటిని పరిశీలించడం జరుగుతుంది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

197–

3791- నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:- రెవెన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ఆంధ్రప్రదేశ్‌లో ఇనాముల రద్దు చట్టాన్ని, ఎస్టేట్ల రద్దు చట్టాన్ని, మత సంబంధ, ధర్మాదాయ ఇనాముల రద్దు చట్టాన్ని పూర్తిగా అమలుపరచడం జరిగిందా?

(బి) లేనట్లయితే, జాప్యానికి గల కారణాలేమిటి?

. (సి) సదరు చట్టాలను అమలుచేయుటం ఎప్పటికి పూర్తి అవుతుంది.

(డి) సదరు చట్టాల పరిధి క్రిందకు వచ్చే గ్రామాలలోని సాగునీటి వనరులను రెవిన్యూ శాఖ నుండి సాగునీటి శాఖకు, పంచాయతిరాజు శాఖకు బదిలీ చేయడమైందా?

సమాధానం

(ఎ) లేదండీ.

(బి) 1948, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రాప్రాంతం) ఎస్టేట్ల (రద్దు, రైత్వారిలోకి మార్పు) చట్టం 19-4-1949 తేదిన అమలులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 11, 134 ఎస్టేట్లు వున్నాయి. ఇందులో 11, 125 ఎస్టేట్లను సదరు చట్టంలోని నిబంధనల క్రింద ప్రభుత్వం ప్రకటించి, స్వాధీనం చేసుకొనింది. విజయనగరం జిల్లాలోని తొమ్మిది ఎస్టేట్లు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాల క్రింద వున్నందున, వాటిని మాత్రమే ప్రకటించడానికి వీలు పడలేదు. ఇవి భారత సుప్రీంకోర్టులో ఓ.ఎస్.నెంబరు 1968లో 10, 11గా పెండింగులో వున్నాయి.

ఇనాముల రద్దు చట్టం క్రింద, తెలంగాణా ప్రాంతంలో, దాఖలైన 1లక్ష, 51వేల, 3వందల 31 దరఖాస్తులకుగాను 71వేల, 336 కేసులను పరిష్కరించడమైంది. మిగతా 80,015 దరఖాస్తులను పరిష్కరించుకోవలసి వుంది. ఆంధ్రా ప్రాంతంలో దాఖలైన 4లక్షల, 46వేల, 8వందల 30 కేసులకుగాను 4లక్షల, 17వేల, 71 కేసులలో పట్టాలను మంజూరు చేయడమైంది.ఇంకా, 29,759 కేసులను పరిష్కరించవలసి వుంది. ఇనాముల రద్దు చట్టాన్ని నెమ్మదిగా అమలు పరచడానికి గల కారణాలు క్రింది విధంగా వున్నాయి. (1) ప్రత్యేక సిబ్బంది లేకపోవడం, (2) అప్పీలుకు, సవరణలకు శాసనపరమైన నిబంధనలు వుండడం, (3) హైకోర్టు రిట్టు అధికార పరిధిని అమలుపరచడం, (4) మొత్తం పని పూర్తి అయ్యేలోగా ప్రత్యేక

సిబ్బందిని రద్దు చేయడం.

(సి) డెప్యూటీ కలెక్టర్లు తమంతతాముగా. విచారణ జరపడాన్ని నిబంధించడానికి గాను 1975, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) ఇనాముల రద్దు నియమావళిలోని 5, 6 నియమాలకు సవరణలనూ. 1955. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) ఇనాముల రద్దు చట్టంలోని 4(1) విభాగానికి సవరణనూ చేసే విషయం పరిశీలనలో వుంది. అంతేకాకుండా, ప్రత్యేక సిబ్బందిని మంజూరు చేయడానికిగాను ఆర్థనోపాయాల పరిస్థితి ప్రధాన ప్రతిబంధకంగా వుంది. సవరణలు చేసిన తరువాత పనిని శీఘ్రతరం చేయడమవుతుంది.

(డి) అవునండీ, చట్టాలను అమలు పరచవలసినట్టి గ్రామాలలో తప్ప, మిగతా వాటికి సంబంధించి బదిలీ చేయడం జరిగింది.

198–

6175- సర్వశ్రీ. సి.హెచ్. విద్యాసాగర్‌రావు, బద్దం బాల్‌రెడ్డి :-
ఉపాధి కల్పన, గృహనిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా;

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ 1979వ సంవత్సరంలో ఎల్.ఐ.జి., ఎం.ఐ.జి. పథకం క్రింద గుంటూరు పట్టణంలో ఇండ్ల కేటాయింపు కోసం దరఖా స్తులను కోరిన మాట వాస్తవమేనా? అయితే, ఇందుకోసం వచ్చిన దరఖాస్తులెన్ని, ఆ దరఖాస్తుదారుల నుండి వసూలైన డిపాజిట్లుమొత్తం ఎంత?

(బి) ఆ ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందా? అయితే, దరఖాస్తుదారులకు ఇళ్లను ఎప్పటిలోగా కేటాయిస్తారు?

సమాధానం

(ఎ) అవునండీ.

ఎం.ఐ.జి ఇండ్లకోసం 494 దరఖాస్తులు అందాయి. డిపాజిట్ల క్రింద రూ. 4 లక్షల 94 వేల మొత్తం పైకం వసూలు అయింది.

ఎల్.ఐ.జి. ఇండ్లకోసం 458 దరఖాస్తులు అందాయి. డిపాజిట్ల క్రింద రూ. 91 వేల 6 వందల మొత్తం పైకం వసూలు అయింది.

(బి) కార్యాచరణ కార్యక్రమాన్ని అనుసరించి ఇళ్ల నిర్మాణం 15-12-92 తేది నుండి ఆరంభమవుతుంది. నిర్మాణం పని ప్రారంభం కాగానే దరఖాస్తు దారులకు ఇళ్లను కేటాయించ వచ్చును.

199–

 వివరణ నిమిత్తంకోరిన అంశం: రాష్ట్రంలో ప్రయివేటు వైద్య, దంతవైద్య కళాశాలలు మంజూరు గురించి హైకోర్టుతీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్నమెంటు మోషన్ అనుమతికొరకు అభ్యర్థన.

1700-(ఆర్)- శ్రీ దాడి వీరభద్రరావు:- వాణిజ్య పన్నుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(ఎ) వాణిజ్య పన్ను దస్తావేజుల ఫోర్జరీకి సంబంధించి నిఘా, అమలు డైరెక్టరు జనరలు అనకాపల్లిలోని కొన్ని సంస్థలపై దాడులు జరిపిన మాట నిజమేనా?

(బి) అయితే, ఆ దాడుల ఫలితాలు ఏమిటి? తప్పుచేసిన వర్తకులపై తీసుకొన్న చర్య ఏమిటి?

సమాధానం

(ఎ) అవునండీ.

(బి) భారత శిక్షాస్మృతిలోని 465, 468 విభాగాల క్రింద శిక్షార్హమైన నేరాలకు అవసరమగు చర్య తీసుకునే నిమిత్తం, 25-4-1988న అనకాపల్లిలోని, వాణిజ్య పన్నుల అధికారి అనకాపల్లి స్టేషను హౌస్ ఆఫీసరువద్ద ప్రాధమిక దర్యాప్తు నివేదిక నొకదాన్ని దాఖలు చేశారు. ఈ విషయం ఇంకా దర్యాప్తులో ఉంది. శాఖ శ్రీ బి.వి.ఎ.ఎస్. నాయుడు, శ్రీ కె. లక్ష్మి నారాయణ రావులపై ఆరు అభియోగాలను మోపి, అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేటు ఒక్కొక్క కేసులో విధించిన జరిమానాకు సంబంధించిన మొత్తాన్ని వసూలుచేసింది. రూ. 61 లక్షల 74వేల 152ల పన్నుబకాయిలకుగాను, 51 లక్షల, 80వేల పదిహేను రూపాయల మొత్తాన్ని ఇంతవరకు వసూలు చేయడమయింది. ఇప్పటికే ఇంకా రూ. 9 లక్షల, 94వేల 137-లు మొత్తం వసూలు కావలసి వుంది.

రెవిన్యూ వసూలు చట్టం నిబంధనల క్రింద సంస్థ చెల్లించవలసిన పన్నుబకాయి మొత్తాన్ని, పెనాల్టీ రూపంలో విధించిన రూ. 7.59 లక్షల మొత్తాన్ని రాబట్టడంకోసం చర్య ప్రారంభించడమయింది.

200—

7228- సర్వశ్రీ జె. రత్నాకరరావు, జి. ముకుందరెడ్డి, టి. పురుషోత్తమరావు:- మునిసిపలు పరిపాలన శాఖమంత్రి దయచేసి ఈ దిగువ సమాచారం తెలియచేస్తారా?

(ఎ) విజయవాడ మునిసిపలు కార్పొరేషనులో ఓ.డి.ఎ. పనులకు టెండర్లను ఖరారుచేయడంలో చేర్పులు, మినహాయింపులకు సంబంధించి తీవ్ర అక్రమాలు జరిగినమాట నిజమేనా?

(బి) 26-6-1992 తేదిన జరిగిన సమీక్షా సమావేశంలో సదరు కుంభకోణం గురించి మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు విచారణ చేసిన మాట కూడా నిజమేనా? అయితే, సదరు కుంభకోణంలో ప్రమేయమున్న వ్యక్తులెవరు? తప్పుచేసిన అధికార్లపై తీసుకున్న చర్య ఏమిటి?

(సి) తమతో పనిచేస్తున్న ప్రజారోగ్య ఇంజనీరింగు సిబ్బందిని తనిఖీచేసే విషయంలో మునిసిపలు అధికారులకు అధికారంలేని విషయం కూడా నిజమేనా? అయితే, సదరు లోపాన్ని ప్రభుత్వం ఎలా సరిదిద్దనున్నది?

సమాధానం

(ఎ, బి) టెండరు రిజిస్టరు, షెడ్యూళ్లలో కొన్ని రేట్లను తారుమారు చేయడం జరిగింది.

ఈ రేట్లను తారుమారు చేయడానికి ప్రథమ దృష్ట్యా హెడ్ డ్రాఫ్ట్స్‌మన్ శ్రీ జి.వి. చలపతి రావు గారు బాధ్యుడని భావించడమయింది. అందుచేత, ఆయన 29-5-1992 తేదిన నెల్లూరులోని ప్రజారోగ్య చీఫ్ ఇంజనీరుకు లొంగిపోయారు. ఆరోపిత అక్రమాలలో ప్రమేయమున్న మొత్తం సుమారుగా రూ. 1.60 లక్షలు ఉంది. టెండర్లను రద్దు చేసినందువల్ల మునిసిపలు కార్పొరేషనుకు ఆర్థికపరంగా ఎలాంటి నష్టం లేదు.

ఆరోపిత అక్రమాల గురించి విచారణ జరపడానికై గుంటూరులోని ప్రజారోగ్య శాఖ స్పెషల్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ పి.వి. మల్లేశ్వర రావు గారిని నియమిస్తూ ప్రజారోగ్య శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ తమ 18-8-1992 తేదిగల ప్రొసీడింగులు నెం. ఇ4(2)/1948-72/92 లో ఉత్తరువులు జారీచేశారు. ఆయన నుండి విచారణ నివేదిక అందిన వెంటనే ఈ కేసులో ప్రమేయమున్న వ్యక్తులపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

(సి) సి.సి.ఎ. నియమావళి (వర్గీకరణ, నియంత్రణ, అప్పీలు) ప్రకారం మునిసిపాలిటీలు/ మునిసిపలు కార్పొరేషన్లలో డెప్యుటేషనుపై పనిచేస్తున్న అధికార్లకు సంబంధించిన క్రమశిక్షణా నియంత్రణ మౌలిక నియామక అధికార వర్గం పరమై ఉంటుంది.